కథానిక

# మూల్యము

శ్రీ కంచి వాసుదేవరావు

ఆకాశవాణిలో తెలుగులో వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలు వింటూ రేడియో పక్కనే యీజీ చైరులో వెంకట్రామయ్యగారు కూర్చున్నారు. వార్తలు వింటున్న కొద్దీ ఆయన మనసు ఉత్సాహంతో ఉద్రేకంతో ఉరకలేస్తోంది.

అమెరికా సహాయంతో పొందిన పాటన్ టాంకులను శాబర్ జెట్ విమానాలను మన సైనికులు ధ్వంసం చేస్తున్నారు. లాహోర్ దిశగా భారతసైన్యం పురోగమిస్తోంది. దేశంకోసం అనేక త్యాగాలుచేసి సంపాదించిన స్వరాజ్యం, ఈనాడు దేశంకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగంచేసే వీరసైనికుల చేతుల్లో సురక్షితంగా వుంది అనుకున్నాడు ఆయన.

వార్తలు ముగిసాయి. వెంకట్రామయ్యగారు ఆనందంతో కళ్ళు తుడుచుకున్నాడు.

"ఏమిటి పంతులుగారు యుద్ధవార్త". అంటూ సీతాపతిగారు లోపలి వచ్చారు. వెంకట్రామయ్యగారు తాను విన్నవి చెప్పారు

అన్నట్టు మీ వాడిగురించి వివరాలేమయినా తెలిసాయా" అడిగారు సీతాపతిగారు.

"తెలియదు బహుశః వాడు అగ్రస్థావరాలలో వుండివుంటాడు. వాడూ టాన్‌టాంకులను ధ్వంసం చేస్తు వుంటాడు. పాకిస్థాన్ సైనికులను దునుమాడుతూ వుంటాడు. మాతృదేశఋణము తీర్చుకుంటూ వుంటాడు అన్నారు." వెంకట్రామయ్యగారు, ఆవేశంతో.

"ఓపికవుంటే మీరు యుద్ధరంగానికి వెళ్లేవారు లావుంది, మీ ఉత్సాహం చూస్తుంటే" అన్నారు సీతాపతిగారు.

"నిజం ! నా శరీరం యిక్కడే వుంది కాని మనసు యుద్ధరంగంలోనే వుంది" అన్నాడు వెంకట్రామయ్యగారు.

"పంతులుగారూ ! తెలియక అడుగుతాను. మీరు గాంధీమహాత్ముని శిష్యులు. అహింసతో స్వరాజ్యం తెచ్చుకున్నారు. కానీ యిప్పుడు యింత రక్తపాతం జరుగుతూంటే మీరు బాధ పడ్డం లేదేం" అన్నారు. సీతాపతిగారు.

ఈ రక్తపాతమంటే నాకు గిట్టదు కాని మాతృదేశ రక్షణకు, సంపాదించిన ఈ స్వాతంత్ర్యం నిలబెట్టుకోవడానికి యుద్ధంచేయక తప్పదు. ఆనాడు అహింసామార్గంలో స్వాతంత్ర్యము సంపాదించే అవకాశముంది కాని యీనాడు అదిలేదు. మారణాయుధాలతో దురాక్రమణ జరిపిన శత్రువుని తుదముట్టించడానికి హింస తప్పదు" అన్నాడాయన.

సీతాపతిగారు మాట్లాడలేదు. కాసేపుండి ఆయన వెళ్ళిపోయారు.

◆ ◆ ◆

అది 1962 భారతదేశ చరిత్రలో ఆ సంవత్సరం దురదృష్టకరమయినది. చైనా అకారణంగా భారతదేశంపై దురాక్రమణ జరిపింది. దేశం ఒక్కక్షణం దిగ్భ్రమచెందింది వెంటనే తేరుకుంది. దేశప్రజలలో ఒక్కుమ్మడిగా దేశభక్తి ప్రజ్వరిల్లింది మాతృదేశ రక్షణకు ఏ త్యాగమయినా చేయడానికి యువకులు ముందు కురికారు.

"నాన్నా నేను సైన్యంలో జేరాలనుకుంటున్నా" అన్నాడు రఘు. అప్పటికి 30 సంవత్సరాలు వుంటాయి.

"నువ్వా ! " వెంకట్రామయ్యగారు ఆశ్చర్యంగా అడిగారు. 'అవును నాన్నా! నీవంటి స్వాతంత్ర్య సమరయోధుడికి కొడుకుగా పుట్టి, అన్నవంటి అమరవీరుడుకి తమ్ముడిగా పుట్టిన నేను మరోవిధమయిన నిర్ణయం ఎల్లా చెయ్యగలను ?' అన్నాడు రఘు

వెంకట్రామయ్యగారు మాట్లాడలేదు– ఆ క్షణం – తనకు వృద్ధాప్యం వచ్చిందని, వంటరిగాడినినీ రఘుతప్ప తనని చూసేవాళ్ళు ఎవరు లేరన్న విషయం మర్చిపోయారు !

'మంచిది నాయనా!' నువ్వు మిలటరీలో చేరడం నాకు మనస్ఫూర్తిగా యిష్టమే అన్నారు వెంకట్రామయ్యగారు.

♦ ♦ ♦

మిలటరీలో రఘుకు ఎపాయింట్మెంటు ఆర్డరు వచ్చింది. ఆ రోజు సాయంత్రం బండికే రఘు బయలుదేరి వెళ్ళాలి. బయలుదేరి వెళ్ళేముందు, తండ్రికి నమస్కరించాడు. ఆయన వణుకుతున్న చేతులతో రఘును లేవదీసారు ఆయన కళ్లనుంచి ముత్యాలు రాలుతున్నాయి. భగవంతుడు నీకు మేలు చేస్తాడు. అన్నయ్య ఆశీర్వాదం పొందివెళ్లు అన్నారాయన.

రఘు తన అన్నగారి ఫోటోదగ్గరకు వెళ్లి రెండుచేతులా నమస్కరించి, "అన్నయ్యా మీరు చేసిన త్యాగఫలాన్ని రక్షించుకోవడానికి అవసరమయితే ప్రాణాలనయినా యిస్తాను. అంతేకాని యుద్ధరంగంలో వెన్ను చూపను" అన్నాడు.

రైలు కదిలింది. రఘు ఆలోచనలు తన అన్నవైపు మరలాయి — తనఅన్న తనకి లీలగా గుర్తున్నాడు. ఎప్పుడో కలలో చూసిన వ్యక్తిలా వుంటాడు. తను యింకా అప్పటికి పసివాడు, తనవయస్సు అప్పటికి అయిదేళ్ళలోపు... నాడు ఇల్లంతా గందరగోళంగా వుంది. అమ్మ ఏడుస్తోంది. ఎంతమందో వచ్చి అవి యివి చెప్పి వెళ్తున్నారు ... తనకు అప్పుడేం తెలియలేదు ... పోలీసులు అన్నని చంపేసారని అంటున్నారు.. ఆ సాయంత్రం. పూలదండలలో మునిగివున్న అన్నయ్యను యింటికి తెచ్చారు. తనయింటి ముందు — ఆనాడు గుమిగూడిన జనం సముద్రంలా వున్నారు ... కాసేపటికి పెద్ద వూరేగింపుగా అన్నయ్యను తీసుకు వెళ్ళారు ఆనాడు తనకు తెలిసిందదే!

1942 లో ఆగస్టులో ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులందరినీ అరెస్టు చేసింది దాంతో ప్రజా వెల్లువ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెల్లుబుకింది వేడి రక్తం పొంగి పొరలే యువకులకు అహింసా పద్ధతులు నచ్చలేదు. రక్తానికి రక్తమన్నారు. పోలీసు స్టేషన్లపై దాడులు, యాత్రలు జరుగుతున్నాయి రైలు స్టేషన్లు ధ్వంసమవుతున్నాయి.

ఏ వూరుకు చెందిన యువకులు ఆ వూరిలో ఒక సంఘంగా ఏర్పడి బ్రిటిషుప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడానికి పథకాలు వేస్తున్నారు. పోలీసుస్టేషనుపై హఠాత్తుగా దాడి చేసి ఆయుధాలు దోచుకుంటున్నారు.

ఆ వూళ్ళో ఆ బృందానికి నాయకుడు తనఅన్న. అప్పటికే తనతండ్రి వెంకట్రామయ్యగారిని పోలీసులు అరెస్టు చేసారు ఇంట్లో వున్నది తనతల్లి తను అన్న ఎప్పుడు వచ్చేవాడో తెలియదు. ఎప్పుడు వెళ్ళేవాడో తెలియదు. అన్నయ్య యింట్లోదాకున్నాడనుకుంటూ పోలీసులు వచ్చి నానారభసా చేసి వెళ్ళేవారు.

ఆరోజు రాత్రి అన్నయ్య బృందం మామిడితోటలో రహస్యంగా సమావేశం జరిపింది రైలుస్టేషన్ను తగలపెట్టాలని అన్నయ్య బృందం ప్లాన్ ఎవరెవరు ఏపనులు చేయాలో అన్ని పురమాయింపులు జరిగాయి.

ఇంతలో పోలీసులు వచ్చిపడ్డారు. ఈబృందాన్ని చుట్టుముట్టారు. ఆత్మరక్షణకోసం అన్నయ్య బృందం కాల్పులు జరిపింది. ఆ సంకులసమరంలో పోలీసుల తుపాకీగుండు అన్నయ్య గుండెను చీల్చుకుపోయింది తండ్రికి తగ్గ కొడుకన్నారు. వూళ్లో వాళ్ళంతా అన్నయ్యను.

తనతండ్రి బియ్యే చదువుతుండగా మహాత్మగాంధీ సహాయ నిరాకరణోద్యమ శంఖారావం విన్నాడు. చదువుకు స్వస్తి చెప్పాడు తనఆస్తిపాస్తులన్నీ కరగిపోయాయి. గాంధీ మహాత్ముడు సూచించిన నిర్మాణ కార్యక్రమము అమలు జరపడమే అయిన ఏకైక లక్ష్యమయింది.

ఒకసారి కల్లుపాకల దగ్గర ఆయన పికెటింగ్ చేస్తుంటే ... త్రాగుబోతులు ఆయన బుర్రపగలకొట్టారు. అగాయాలు మానేటప్పటికి ఆయనకు ఆరునెలలు పట్టింది.

ఇవన్నీ రఘు బుర్రలో మెదిలాయి

♦ ♦ ♦

రోజులు గడుస్తున్నాయి. మిలటరీలోవున్న రఘునుంచి వుత్తరాలు వస్తూనే వున్నాయి

1965 సెప్టెంబర్ వచ్చింది. పాకిస్థాన్ మరోసారి భారతదేశంపై దండయాత్ర జరిపింది పాకిస్థాన్ దురా

(తరువాయి 22 వ పేజీలో)

ముందు ఓ బల్ల. దానిమీద ఖరీదయిన సీసాలు- ఎదురుగా సోఫాలో మిసమిసలాడే ఒక వయ్యారి.

"నారదా!... దేశంలో మద్యనిషేధం అమల్లో లేదా?"- మహాత్ముడు బాధగా ప్రశ్నించాడు

'ఉంది :- ఏమయినా సరే మద్యనిషేధం కొనసాగవల్సింది అని కాంగ్రెస్ ప్రభుత్వాలు అంటున్నాయి. కానీ మద్య నిషేధం ఎల్లా అమలవుతుందో ఆ దేవుడికే తెలుసు కుందురు గాని.'

'ఏమిటీ ఘోరం :... కాంగ్రెస్ మంత్రి అయి వుండీ.'

"వారికి పర్మిట్లు వున్నాయి"

"తాగడానికి పర్మిట్లా?" మహాత్ముడు ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

'అవును ఆరోగ్యకారణాలవల్ల నయితేనేం- మరేం కారణమువల్ల నయితేనేం వీరికి తాగడానికి అనుమతి ఇవ్వబడ్తుంది.'

మహాత్ముడు ఇంక ఏం మాట్లాడలేదు తరచినకొద్దీ మరింత బాధాకరమయిన సత్యాలు బయటకు వస్తున్నాయి.

అల్లా అల్లా వెళ్తుంటే మరో మంత్రిగారి యిల్లు కన్పించింది.

"ఈయనను స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఎప్పుడూ చూడలేదే" అని ప్రశ్నించాడు మహాత్ముడు.

బ్రిటిష్‌వారు పరిపాలిస్తున్న రోజుల్లో ఆయన వారి నమ్మినబంటు. స్వాతంత్ర్యం రాగానే ఆయన కాంగ్రెస్ వాది అయ్యారు. ఇప్పుడు ఈయన మాటకున్న విలువ స్వాతంత్ర్యోద్యమ కాలంలో తమసర్వస్వమూ ధారపోసిన వారికి కూడాలేదు." అన్నాడు నారదుడు.

మహాత్ముడు ఏం మాట్లాడలేదు. అల్లా అల్లా వెళ్తుండగా ఆసుపత్రిలో వంటినిండా కట్లుతో వున్న ఒక వ్యక్తి కన్పించాడు.

"ఎవరు అతను...? ఎల్లా దెబ్బలు తగిలాయి?" మహాత్ముడు అడిగాడు.

ఈయన ఒక ముఖ్యమంత్రి మీద... కొన్ని ఆరోపణలు చేసాడు చేసిన వెంటనే కొందరు రౌడీలు ఆయన్ను చితక్కొట్టారు.

"తెలుసుకొన్న కొద్దీ బాధగా వుంటోంది. స్వాతంత్ర్యం రాగానే ఆ సంస్థ రద్దయిపోతే ఈనాడింత బాధగా వుండేది కాదు... మరి ప్రజలు ఎల్లావున్నారు" మహాత్ముడు అడిగాడు.

"ప్రభుత్వానికి ఏ విధంగా తీసిపోవడం లేదు ప్రజలు ప్రజలు యిదివరకూ ఏనాడు లేనంతగా నైతికంగా భ్రష్టులవుతున్నారు. ఆహారపదార్థాలలో కల్తీ - మందుల్లో కల్తీ... ప్రజలు అసత్యవాదులవుతున్నారు. అసత్యం చెపుతున్నందుకు సిగ్గు పడకపోగా, అది తెలివిగా, ఘనంగా పరిగణింపబడ్తోంది. ఉద్యోగస్థులు లంచగొండులవుతున్నారు లంచం తీసుకోని వాడిని అసమర్థులుగా, తమ విరోధిగా పరిగణిస్తున్నారు.

"ఒక్క మాట చెప్పు నారదా, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఈ సందొమ్మిది సంవత్సరాలలో దేశం ఏమీ అభివృద్ధి చెందలేదా?"

"చెందలేదని అనడం అన్యాయం అనేక ప్రాజక్టులు కట్టాము. భారీ ఫ్యాక్టరీలు అనేకం స్థాపించబడ్డాయి. విద్య వైద్య సదుపాయాలు దిన దినాభివృద్ధి చెందు తున్నాయి. అన్ని దేశాలతో మైత్రిగా వుండడంవలన భారతదేశం పట్ల... సద్భావం, సానుభూతి ఈ దేశాల్లో కన్పిస్తూంది. దేశంలో ఎన్ని లోపాలున్నా... ప్రజా స్వామిక దేశంగా భారతదేశం సుస్థిరమై ప్రజా స్వామిక వాదుల ఆశాజ్యోతి అయింది" నెహ్రూ మధ్యలో అందుకుని చెప్పుకుపోతు న్నాడు.

"ఇవాళ గాంధీ ఫండు ఎంత వసూలయింది?" - ఒక వ్యక్తి రెండవ వ్యక్తిని అడుగుతూండడం మహాత్మునికి వినిపించింది.

"గాంధీ ఫండ్ అనగానే మహాత్ముడు ఆసక్తితో నారదుడి వంక చూసాడు.

నారదుడి ముఖం చిన్నబోయింది. జవాబు చెప్పలేదు. మహాత్ముడు రెట్టించి అడిగాడు.

'ఈ దేశంలో మద్యనిషేధం అమల్లో వుంది కానీ ప్రజల్లో తాగుడు అలవాటు ఏమాత్రం తగ్గకపోగా, అది మరింత పెరిగింది. ఆరోగ్యానికి అతి ప్రమాద కరమయిన కాపుసారా, నాటు సారా ప్రతి యింట తయారవుతోంది. స్త్రీలు కూడ తాగుడు అలవాటు చేసుకుంటు న్నారు."

"మరి అధికారులు ఏం చేస్తున్నారు?"

"నామకః కొన్ని కేసులు పట్టుకుం టారు కొంగపాటా వ్యాపారం యధావిధిగా సాగడానికి. సదరు వ్యాపారస్థులు ఆయా అధికారులకు వాటా యిస్తారు. దాన్నే వాళ్లు తమ పరిభాషలో గాంధీ ఫండ్ అంటు న్నారు."

మహాత్ముడు యింకా ఏం మాట్లాడలేక పోయాడు. కళ్ళు వెంబడి బొటబొటా కన్నీరు కారింది.

"ఇక పోదామా అన్నాడు నారదుడు."

"పోదాం..తిరిగి నేను భారతదేశంలో జన్మించవలసిన అవసరం కన్పిస్తోంది. నేనే కాదు. నెహ్రూ మాలవ్యా, తిలక్, బిపిన్ చంద్ర పాల్. చిత్తరంజన్ దాసు. రాణా ప్రతాప్ శివాజీ, రామకృష్ణ పరమహంస, వివేకా నందుడు, అరవిందుడు ... వీరందరూ తిరిగి జన్మించాలి అప్పటికయినా భారతదేశానికి మోక్షంవుంటో లేదో తెలియదు," అన్నాడు.

(కల్పితం)

## మూల్యం

(8 వ పేజీ తరువాయి)

క్రమణ ప్రతిఘటించడానికి భారత సైన్యాలు ముందుకు వెళ్ళాయి. తను అగ్రస్థానరాలో వున్నట్టు ఉత్తరం వచ్చింది.

♦ ♦ ♦

ఆలోచనలో మునిగివున్న వెంక ట్రామయ్యగారు ఎవరో పిలిచి నట్టనిపించి చూశారు. ఎదురుగా టెలి ఫోన్ మెసెంజర్. వణుకుతున్న చేతులతో ఆయన టెలిగ్రామ్ అందు కున్నారు. మెసెంజర్ అక్కడ వుండలేక గిరుక్కున వెళ్ళిపోయాడు.